**Namaste Telangana**

# 1032 ఖాళీలతో గ్రూప్ 2 నోటిఫికేషన్

- భారీ సంఖ్యలో కొలువుల జాతర
- పాతవి 439, కొత్తవి 593 కొలువులు
- నేటి నుంచే దరఖాస్తుల స్వీకరణ
- ఈ నెల 23 వరకు తుది గడువు
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
- నవంబర్ 12,13 తేదీల్లో రాతపరీక్ష

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

ఉద్యోగార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న గ్రూప్-2 నోటిఫికేషన్ వెలువడింది. పాత, కొత్త ఖాళీలతో కలిపి 1032 పోస్టులకు సంబంధించిన గ్రూప్ 2 నోటిఫికేషన్‌ను గురువారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. గతంలో విడుదల చేసిన 439 పాత ఖాళీలతోపాటుగా ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం అనుమతిచ్చిన 593 కొలువులు ఈ అనుబంధ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలకు గ్రూప్స్ నోటిఫికేషన్ రావడం ఇటీవలి చరిత్రలో ఇదే ప్రథమం.

సెప్టెంబర్ 2 అర్ధరాత్రి నుంచే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానున్నది. ఆన్‌లైన్‌లో ఈనెల 23 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఇదిలాఉండగా నవంబర్ 12,13 తేదీల్లో రాతపరీక్ష నిర్వహించేందుకు టీఎస్‌పీఎస్సీ ప్రాథమికంగా ఏర్పాట్లు చేసింది. కాగా సెప్టెంబర్ ఒకటో తేదీన నోటిఫికేషన్ విడుదల కానుందని, నవంబర్‌లో రాతపరీక్ష ఉంటుందని 'నమస్తే తెలంగాణ' ముందే చెప్పిన సంగతి తెలిసిందే. గతంలో దరఖాస్తు చేసినవారు మళ్లీ చేయాల్సిన అవసరం లేదని, మొత్తం పోస్టులకు వారి దరఖాస్తును పరిగణనలోకి తీసుకుంటారని గురువారం విడుదల చేసిన ప్రకటనలో టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి

(మిగతా 11వ పేజీలో)

# 1032 ఖాళీలతో గ్రూప్ 2 నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి)

పార్వతి సుబ్రమణియన్ తెలిపారు. గ్రూప్ 2 ప్రకటనలో పేర్కొన్న విద్యార్హతలు, ఇతర అర్హతలను పరిగణనలోకి తీసుకొని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తగు అర్హత, వయోపరిమితి లేనివారి దరఖాస్తులు తిరస్కరిస్తామని స్పష్టం చేశారు. ఎలాంటి వయో సడలింపును పొందకుండా 44 ఏండ్ల వయసును దాటినప్పటికీ ప్రకటన సంఖ్య 20/2015 ద్వారా విడుదల చేసిన ఖాళీలకు దరఖాస్తు చేసుకున్న వారు ప్రస్తుత నోటిఫికేషన్‌లోని కొలువులకు అర్హులు కారని టీఎస్‌పీఎస్‌సీ కార్యదర్శి తెలిపారు. అయితే వారు పాత కొలువులకు అర్హులు అవుతారని స్పష్టం చేశారు. అంతేకాకుండా ప్రస్తుత ప్రకటన ప్రకారం ఎక్సైజ్ ఎస్సైకి 28 ఏండ్లు నిండినవారు అర్హులు కారని వివరించారు. సిలబస్, పరీక్షా విధానం, విద్యార్హతలు, వయోపరిమితి వంటి పూర్తి వివరాల కోసం కమిషన్ వెబ్‌సైట్ (http://tspsc.gov.in)ని సందర్శించాలని సూచించారు.

## తాజాఖాళీలు ఈ విధంగా ఉండనున్నాయి

| | కొలువు పేరు | ఖాళీలు |
|---|---|---|
| 1. | మున్సిపల్ కమిషన్ గ్రేడ్-3 | 19 |
| 2 | అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ | 156 |
| 3. | సబ్ రిజిస్ట్రార్ గ్రేడ్ 2 | 23 |
| 4. | ఈవో (పంచాయతీరాజ్ శాఖ) | 67 |
| 5. | ఎక్సైజ్ ఎస్ఐ | 284 |
| 6. | డిప్యూటీ తహసీల్దార్ | 259 |
| 7. | అసిస్టెంట్ రిజిస్ట్రార్ (సహకార శాఖ) | 62 |
| 8 | ఈవో గ్రేడ్ 1 (దేవాదాయ శాఖ) | 11 |
| 9. | సహాయ కార్మికశాఖ అధికారి (కార్మిక శాఖ) | 03 |
| 10. | సహాయ అభివృద్ధి అధికారి (చేనేత, జౌళి శాఖ) | 20 |
| 11. | అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (సాధారణ పరిపాలన శాఖ) | 90 |
| 12. | అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఆర్థిక శాఖ) | 28 |
| 13. | అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (న్యాయ శాఖ) | 10 |
| మొత్తం ఖాళీలు | | **593** |